“ఇదిగో! నా పెన్షన్ బుక్కిలా ఇవ్వు!” హాల్లోనుంచే ఓ కేక పెట్టారు పరంధామయ్యగారు.
ఆయన భార్య పార్వతమ్మగారు పెన్షన్ పుస్తకం తెచ్చి ఇస్తూ–

“ఇంత ఎండలో వెళ్ళకపోతే కాస్త చల్లబడ్డాక వెళ్ళకూడదూ?” అంది.

“ఆఁ!.... ఏపాటి ఎండలే!....” అనేసి కండువా సరిచేసుకుంటూ.... చెప్పులు తొడుక్కొని గుమ్మం దాటారు పరంధామయ్యగారు.

# అర్హత

## రావినూతల సువర్ణాకన్నన్

ఏపాటి ఎండలే అని భార్యతో అనడమైతే అన్నారుగానీ ఆయనకా ఎండలో నడవడం కాస్త యాతనగానే ఉంది!

‘కానీ తప్పదు:’ అనుకుంటూ మెల్లగా నడుస్తున్నారు.

“నమస్కారం మాస్టారూ!”

పరధ్యాన్నంగా నడుస్తున్న పరంధామయ్యగారు తృళ్ళిపడి చూశారు.

ఆయన పక్కగా ఓ కారు ఆగి వుంది. అందులోంచి ఒక యువకుడు దిగి–

“నమస్కారం మాస్టారూ!” మళ్ళీ అన్నాడు.

“నమస్కారం!.. మీ.... రు....?”

“నేను మాస్టారూ! మురారిని!”

“అలాగా?” అన్నారు పరంధామయ్యగారు. కానీ ఆయన అతన్ని గుర్తుపట్టలేదని ఆయన మొహం చూస్తుంటేనే తెలిసిపోతోంది.

“మీరు.... నన్ను గుర్తుపట్టలేదు!” నవ్వుతూ అన్నాడతను.

“కళ్ళు సరిగ్గా ఆనడంలేదు నాయనా! జోడు మార్చాలి!” మెల్లగా అన్నారు.

కానీ ఆయన మనసులో జ్ఞాపకాల పుటల్ని తిరగేస్తూనే వున్నారు.

“నేనండీ!....మీ వారాలబ్బాయిని!.. మీ ప్రియశిష్యుణ్ణి .... ఇంకా చెప్పాలంటే మీ పెద్ద కొడుకుని! మీ ప్రకాశం స్నేహితుణ్ణి!..” నవ్వుతూ అన్నాడు మురారి.

“ఓ.. నువ్వా! మురారీ!.. గుర్తుపట్టలేకపోయాను సుమా!” నొచ్చుకున్నారు పరంధామయ్యగారు.

“ఫరవాలేదు మాస్టారూ! ఎప్పుడో చూశారు....గుర్తుపట్టడం కాస్త కష్టమే.... ఆఁ....అన్నట్టు ఇంత ఎండలో ఎక్కడికి బయల్దేరారు?” అన్నాడు మురారి.

పరంధామయ్యగారు చెప్పారు.

“రండి నా కార్లో డ్రాప్‌చేస్తాను!” డోర్ తీసి పట్టుకుంటూ అన్నాడు మురారి.


మొహమాటపడుతూనే ఎక్కారు పరంధామయ్యగారు.

“ప్రకాశం ఏం చేస్తున్నాడు?”అడిగాడు మురారి.

“ఎమ్.ఎ. పాసై ఉద్యోగం దొరక్క ఏవో కొన్నిట్యూషన్స్ చెప్పుకుంటున్నాడు. నైట్ కాలేజీలో ఓ సబ్‌జెక్ట్ చెప్తున్నాడు.” చెప్పారు పరంధామయ్యగారు.

“అయ్యో!.... ఉద్యోగం దొరకలేదా?” బాధగా అన్నాడు మురారి.

పరంధామయ్యగారు మాట్లాడలేదు–




“నువ్వేం చేస్తున్నావ్?.... పెళ్ళయిందా?.... పిల్లలెందరు?” అన్నారు నిమిషం తరువాత.

మురారి చెప్పాడు.

తన ప్రియశిష్యుడు మంచి పొజిషన్‌లో ఉన్నాడని విన్న పరంధామయ్యగారు చాలా సంతోషించారు.

కారు మెల్లగాపోతూంటే మురారి మనసు నిండాఆలోచనలు ఈగల్లాముసిరేస్తున్నాయి. గతం అతని కళ్ళముందు నిల్చింది.

పరంధామయ్యగారు విజయవాడలో ఓ హైస్కూల్లో మేథ్స్ టీచర్! వ్యక్తిగతంగా చాలా మంచివారు! వారి ఇల్లాలు కూడా దొడ్డ మనిషి!.

వారిద్దరి ఏకైక సంతానమే ప్రకాశం! అదీ వారికి వయసు మళ్ళాక పుట్టాడు.

అతని క్లాస్‌మేట్ మురారి అతనికి ప్రాణ స్నేహితుడు కూడా!

మురారి పేదవాడు! చాలా తెలివిగలవాడు. అందుకే అతనికి చదివే అవకాశం లేకపోయినా, పరంధామయ్యగారు అతన్ని ప్రోత్సహించి పై చదువులకు అవకాశం కలిగించారు.

తన స్థితిగతులు అంతంత మాత్రమే కనుక ఎంతోమంది సాటి టీచర్లని అతనికి సహాయం చెయ్యడానికి ఒప్పించారు. అందరి ఇళ్ళలో వారాలు ఇప్పించారు. తమ యింట్లో రెండురోజులు భోజనం పెట్టడమే గాక తమ ఇంట ఆశ్రయం కూడా ఇచ్చారు.

ఒకసారి ఫీజుకి తన దగ్గిర లేక సిగ్గుపడుతూనే పరంధామయ్యగార్ని అడిగాడు మురారి. సమయానికి ఆయన దగ్గరా లేక

పోవడంతో భార్య మెళ్ళో వున్న నాంతాడు తాకట్టు పెట్టి డబ్బు ఇచ్చారు పరంధామయ్య గారు.

ఆ సంఘటన జీవితంలో మరవలేదు మురారి. ఆ తరువాత అతని చదువై పోయి ఉద్యోగాన్వేషణలో పడి ఊరు వదిలేశాడు.

కాల ప్రవాహంలో సంవత్సరాలు దొర్లి పోయాయి.

కొన్నాళ్ళు ఉత్తర ప్రత్యుత్తరాలు జరి గాయి పరంధామయ్యగారు, మురా రి ల మధ్య.

కొన్నాళ్ళకి అవీ ఆగి పోయాయి. తను ప్రభుత్వ సహాయంతో ఫారిన్ వెళ్ళి రాగానే ఒక పెద్ద ఆఫీసులో పెద్ద ఆఫీ సర్‌గా అపాయింట్ అయ్యాడు మురారి.

వెంటనే వివరాలతో గురువుగారికి ఉత్తరం రాసి మొదటి జీతం అందుకుని తననాదుకున్న పరంధామయ్యగారి కుటుంబా నికి బట్టలు కొని పంపాడు.

కానీ అవి తిరిగి అతన్నే చేరుకున్నాయి. కారణం పరంధామయ్యగారు విజయవాడలో ఉన్నదీ మన్నదీ అమ్మేసి ఈ ఊరు వచ్చే శారు.

ఆ తరువాత పరంధా మయ్యగారికోసం ఎంతో గాలించాడు మురారి.

ఆయన ఉనికి కనుక్కో లేకపోయాడు.

ఇన్నాళ్ళకి ఆయన కనిపించారు.

అతని ఆనందం వర్ణనాతీతం!

ఎలాగైనా ఆయన పట్ల విశ్వాసం ప్రక టించుకోవాలన్న తపన ప్రారంభమైంది!

ఆయన డబ్బుగా తీసుకోరని మురారికి తెలుసు.... అందుకే.... ఆయనకెలా సహాయం చెయ్యాలా అని ఆలోచించిన అతనికి మెరపులాంటి ఆలోచన వచ్చింది.

"మాష్టారూ!" హఠాత్తుగా అన్నాడు మురారి.

"ఏమిటి నాయనా?"....

"ప్రకాశం, పిన్నిగారూ బావున్నారా?" అన్నాడు.

"ఆ !....బానే వున్నారు మురారీ !" పరంధామయ్యగారు చిన్నగా నవ్వి అన్నారు.


"ఒకమాట చెప్తాను వింటారా?" అర్థిం చాడు మురారి.

"చెప్పు !"

"మా ఆఫీసులో ఓ మంచి పోస్ట్ ఖాళీగా వుంది, దానికి మన ప్రకాశాన్ని అప్లయి చెయ్యమనండి ! తప్పకుండా అతనికా ఉద్యోగం వచ్చేలా చూస్తాను !" అన్నాడు మురారి.

పరంధామయ్యగారి కళ్ళు తళుక్కు మన్నాయి. ఉద్యోగంకోసం కొడుకు పడే ఆరాటం గుర్తొచ్చిందాయనకి.

"నిజంగా యిప్పించగలవా మురారీ ?" అన్నారు ఆశగా.




"తప్పకుండా మాస్టారూ !.... అది నా చేతిలో పనే !" మనస్ఫూర్తిగా అన్నాడు మురారి.

నిజంగా అతను తల్చుకుంటే మూడు నిమిషాల్లో వేయించగలడా ఉద్యోగం.

అప్లికేషన్ ఇవ్వవలసిన రోజు తెలుసు కుని మురారికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుకున్నారు పరంధామయ్యగారు.

*

ఇంటికి రాగానే ఈ సంతోష వార్త భారకి చెవిని వేశారు పరంధామయ్యగారు.

పార్వతమ్మగారి ఆనందం వర్ణనాతీతం! ప్రకాశం కూడా చాలా సంతోషించాడు.

ఆ సమయానికి పరంధామయ్య గారి తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు.

"అన్నయ్యా! ప్రకాశం ఎలానూ ఉద్యోగం చేస్తూనే ఉన్నాడు కదా.. ఆ వుద్యోగం మన హరికి ఇప్పించకూడదూ?" అన్నాడు ప్రతిమాలుతున్నట్టు.

పార్వతమ్మగారు ముఖం చిట్లించింది. "బావుంది!... మనవాడికి కాకుంటే మా తమ్ముడి కూతురు సుజాత కిప్పించండి!.... కాబోయే కోడలు కూడాను:" అంది నిర్మొహమాటంగా.

పరంధామయ్యగారి నోట పచ్చి వెల క్కాయ పడ్డట్టయింది.

మర్నాడు ఎలా తెలిసిందో పరంధామయ్య గారి బాబాయి కొడుకు, పార్వతమ్మగారి చెల్లెలు తమతమ పిల్లలతో వచ్చిపడ్డారు. మా కిప్పించమంటే మా కిప్పించమని.

కొయ్యబారిపోయారు పరంధామయ్య గారు. ఈ ఉద్యోగం ఎవరికిప్పించాలి? అందరూ దాదాపు తమలాంటి స్థితిగతులున్న వారే !

"ఎవరికిస్తే ఎవరికోపాలొస్తాయో.... అసలు అందర్నీ కాదని తన కొడుక్కే వేయించుకుంటేసరి! తనకుమాలిన ధర్మం ఎందుకు ?" అనుకున్నారు.

కానీ.... వచ్చినవాళ్ళు ఆయన్ని ఊపిరి పీల్చుకోనివ్వలేదు। "మురారి మీ శిష్యుడే కనుక మరొకసారి ప్రకాశానికి ఇప్పించుకో వచ్చు!.... ఈ సారి మా పిల్లకిమ్మనండి!" అన్నారు ఎవరికివారే!

"అసలా ఉద్యోగం సంగతి మురారి

నా కెందుకు చెప్పాలి?.... చెప్తే మాత్రం తను తమ్ముడి ఎదుట భార్యకు ఎందుకు చెప్పాలి! తను చెప్తేమాత్రం తమ్ముడు ఆ ఉద్యోగం తన కొడుక్కిప్పించమని ఎందుకు అడగాలి!' ఇలా కుంతిలా కాస్సేపు వాపోయాడు పరంధామయ్యగారు.

ఆపై కొడుకు సలహా మేరకు "నాలుగు అప్లికేషన్స్ పూర్తిచేసి మురారికిస్తే అతగాడు ఎవరికి ఉద్యోగం ఇస్తే వారికా ఉద్యోగం" అని నిర్ణయించారు.

"నీ కొడుకు పేరు తెలిసిన మురారి అతనికి కాదని మరొకళ్ళకి ఇస్తాడా?" అన్నారెవరో.

"అలా కాదు! ఎవరికి అర్హత వుందో వాళ్ళకి ఇమ్మందాం. అందరూ గ్రాడ్యుయేట్సే కదా!.... వారి వారి తెలివితేటలు పరీక్షించి ఆ ఉద్యోగానికి ఎవరు అర్హులో వారికి ఇస్తాడు!" అన్నారు పరంధామయ్యగారు.

"మరి ప్రకాశం పోస్టుగ్రాడ్యుయేట్ కదా?" తన అనుమానం బైటపెట్టింది పార్వతమ్మగారి చెల్లెలు.

"వారు కోరింది గ్రాడ్యుయేషనేగా!" అంది పార్వతమ్మగారు.

కాసేపు తర్జన భర్జనలయ్యాక నాలుగు అప్లికేషన్ ఫారమ్స్ ఇచ్చి ప్రకాశానిది కూడా గ్రాడ్యుయేషన్‌గానే తలచి వారి వారి అర్హతలు-అంటే మార్కులు వగైరాలు చూసి ఉద్యోగం ఇమ్మనాలని నిర్ణయించుకున్నారు పరంధామయ్యగారు.

* * *

ఎండ మాడిపోతోంది!

నాలుగు అప్లికేషన్లు పట్టుకుని మురారి దగ్గరికి బయల్దేరారు పరంధామయ్యగారు.

అంత ఎండలో నడవడం ఆయనకి కష్టంగా ఉంది. అయినా అలాగే వెళ్తున్నారు.

"రిక్షా సర్!...." అన్నాడో రిక్షా అతను ఉత్సాహంగా.

క్షణం రిక్షా ఎక్కాలనిపించింది ఆయనకి. కానీ ఆయన దగ్గర చిల్లరలేదు ఓ పదిరూపాయలనోటు జేబులో వేసుకుని బయల్దేరారాయన- అందుకే.

"వద్దు బాబూ!" అనేశారు.

"ఎక్కండి సార్!....ఎండ మాడిపోతోంది!" స్వచ్ఛంగా వుందతని మాట.

పరంధామయ్యగారి మనసు కాస్సేపు ఊగిసలాడింది. ఆయన వార్ధక్యం రిక్షా ఎక్కమనే హెచ్చరించింది.

"కానీ.... చిల్లర లేదు!" గొణిగినట్టు అన్నాడు.

"ఎంతకావాలి సర్?"

"పది రూపాయల నోటుకి!"

"నేనిస్తాను!" అన్నాడు రిక్షా అతను.

పరంధామయ్యగారు రిక్షాఎక్కి కూర్చున్నారు.

కాస్సేపట్లో రిక్షా గమ్యం చేరింది!

పరంధామయ్యగారు రిక్షా దిగి—

"ఏం ఇమ్మన్నావ్?" అన్నారు నోటు తీస్తూ.

"మీకు తోచినంత ఇవ్వండి" అన్నాడతను.

సీటు క్రిందు కిందినుంచి ఓ పుస్తకం తీసి అందులోంచి చిల్లర నోట్లు లెఖ్ఖపెట్టి పరంధామయ్యగారికి ఇచ్చాడు.

చిల్లర చూసుకుంటూ "ఆ పుస్తకం ఏమిటి?" అన్నారు పరంధామయ్యగారు యధాలాపంగా.

"నా బి. య్యే. సర్టిఫికెట్స్ సర్!" తాపీగా అన్నాడతను. "ఏమిటీ!" తుళ్ళిపడ్డారు పరంధామయ్యగారు.

"నా సర్టిఫికెట్స్ అన్నీ ఆ పుస్తకంలో దాచాను సర్!"

"గ్రాడ్యుయేట్ అయివుండి రిక్షా తొక్కుతున్నావా?" ఆశ్చర్యంగా అడిగారాయన.

"తప్పేముంది సర్! పొట్ట పోసుకోవడానికి నీతైన ఏ వృత్తి అయితే మాత్రమేమిటి!" ఆత్మస్థైర్యం తొణికిసలాడుతోందతని గొంతులో.

"ఉద్యోగాలకోసం ప్రయత్నించ కూడదూ?" మెల్లగా అన్నారు పరంధామయ్యగారు.

"ఎందుకు చెయ్యలేదు సర్!....కనిపించిన వాటన్నింటికీ అప్లై చేసి ఇప్పటికే చాలా డబ్బు ఖర్చు చేశాను! కానీ ఏ ఉద్యోగమూ నా ఛాయలకూ రాలేదు! ఇంక ఇలా కాదనుకుని రిక్షా లాగడం మొదలు పెట్టాను. ఫరవాలేదు! ఒంట్లో సత్తువ ఉండాలేగానీ....కూటికీ గుడ్డకీ లోటుండదు!

"ఇన్నాళ్ళు కష్టపడి చదివినందుకు ఫలితంగా యూనివర్సిటీ నాకిచ్చిన డిగ్రీకన్నా.. ఈ రిక్షానే నాక్కాస్త అన్నం పెడుతోంది!" అదోలా అన్నాడు రిక్షా అతను.

అతని మాటలకి తెల్లబోయారు పరంధామయ్యగారు.

"ఎస్. సి..... ఎస్. టి. వారికి ఉద్యోగాలు తేలిగ్గానే దొరుకుతాయేమో!" అనుమానంగా అడిగారు.

రిక్షా అతను ఓ సారి పరంధామయ్యగారికేసి చురుగ్గా చూసి, అపై తేలిగ్గా నవ్వేసి—

"అదెంతవరకు నిజమో నాకు తెలియదు గానీ.... ఆ అర్హత, అదృష్టం నాకు లేవు సర్!" అన్నాడు.

"అంటే....?...."

"అంటే.. ఏముంది!.. నేను మీరనుకున్నట్టు, ఎస్.సి.ని గానీ, ఎస్.టి.ని గానీ కాదు!. పైగా అన్నింటికీ మచ్చలా కనిపించే ఇది కూడా నా మెళ్ళో వుంది!"—

చొక్కా లోపలినుంచి జంధ్యం తీసి చూపించాడు రిక్షా అతను.

తుళ్ళిపడ్డారు పరంధామయ్యగారు.

కాస్తయినా ఆలోచించకుండా.... తనలా అడిగినందుకు కాస్త సిగ్గుపడ్డారు కూడా!

"సారీ! ఏమనుకోకు నాయనా!" నొచ్చుకుంటూ అంటున్న ఆయన్ని చూసి తేలిగ్గా నవ్వేశాడు అతను.

"ఫరవాలేదు సర్! అది మీ తప్పు కాదు! బ్రాహ్మణపుటక పుట్టి రిక్షా లాగుతావా అని- ఎంతోమంది నన్ను అసహ్యించుకున్నారు....కానీ ....నా వుద్దేశంలో ఏ కులమైనా ఏ మతమైనా నీతైన పని ఏదైనా చెయ్యొచ్చు!....అందుకే నే నెవరిమాటలు పట్టించుకోను!....వస్తాను సర్!"....అలా ఆయన్ని అయోమయావస్థలో వదేసి వెళ్ళిపోయాడు.

ఆలోచిస్తూ ఆఫీసులో అడుగు పెట్టబోయారు పరంధామయ్యగారు.

"సర్...." పరుగున వచ్చాడు రిక్షా అతను

"ఏమిటి?" అన్నాడు పరంధామయ్య

"ఆ లేడీ టైపిస్టు వచ్చాకే మన సెక్షన్‌లో పని ఆగిపోయింది గదూ?" అడిగాడు డైరెక్టర్ సీరియస్‌గా.

"అవును సార్!" అన్నాడు హెడ్ క్లర్కు.



"ఆల్‌రైట్! ఆమె టేబుల్ నా గదిలో వేయించండి." అన్నాడు డైరెక్టర్.

●

"సార్! మీ రెప్పుడైనా నరకం చూశారా?" అడిగాడు రిక్షా అతను.

"లేదు. ఎందుకని?" అడిగాడు రిక్షా దిగుతూ ఒక ఆసామి.

"అయితే. ఈ లాడ్జిలో రెండు రోజులుంటే మీకే తెలుస్తుంది." అన్నాడు రిక్షావాడు సామాన్లతో లాడ్జిలోకి దారితీస్తూ.

— సుజయ్‌శ్రీ. ఆదోని

గారు.

"మీ బేగ్!...." ఆయన కందించా డతను.

"ఓ! మర్చిపోయాను! చాలా థ్యాంక్స్ బాబూ. ఇప్పుడివి లేకపోతే చాలా గొడవయ్యేది! అందులో అప్లికేషన్ ఫారమేస్ కాదు. ఇంకా చాలా డిగ్రీలు గట్రా వున్నాయి." కృతజ్ఞతగా అన్నారు పరంధామయ్యగారు.

"అవును!. చూశాను సర్! అందుకే పరుగున వచ్చాను! మరి నే వెళ్తాను సర్!" వినయంగా అన్నాడు రిక్షా అతను.

"అలాగే! ఆ చేతిలో ఏమిటి?"

"ఇన్నాళ్ళ తరువాత నా డిగ్రీ చరిత్ర చెప్తుంటే ఎందుకో ఓసారి ఆ కాయితాలన్నీ చూసుకోవాలనిపించింది. అవి చూస్తుంటేనే మీ సంచి కనిపించి కంగారుగా ఈ పుస్తకంతో సహా వచ్చేశాను!" నవ్వుతూ అన్నాడు రిక్షా అతను.

"నమస్కారం మాస్టారూ!" మురారి పరంధామయ్యగార్ని చూసి గబగబ దగ్గరి కొచ్చాడు.

"అప్లికేషన్ తెచ్చారా? ప్రకాశాన్ని కూడా ఓసారి తీసుకురాకపోయారా!" ఆత్రతగా అన్నాడు మురారి.

"తెచ్చాను! మురారీ! కానీ.... ప్రకాశానిది కాదు!" గంభీరంగా పలికిందాయన స్వరం!

"మరి!?"

"నా కొడుకులాంటి మరో అతనికి ఈ ఉద్యోగం చాలా అవసరం! దయచేసి నువ్విస్తానన్న ఉద్యోగం అతనికివ్వు!"

"మాస్టారూ!" వింతగా చూశాడు మురారి.

"అవును! మురారీ! ఆ వుద్యోగానికి అర్హుడు మరో వ్యక్తి!.... అలా చేస్తే మన పని నరుడూ, నారాయణుడూ కూడా మెచ్చుతారు!" స్థిరంగా పలికిందాయన గొంతు ఇప్పుడు ఆయన మనసులో ఎవరికిస్తే ఎవరికి కోపాలొస్తాయో అన్న ఆలోచన లేశమైనా లేదు! ఒకటే ధ్యేయం! అవసరం, అర్హత ఉన్నవాడికే ఉద్యోగాలు ఇవ్వాలి!

సరదా కోసం. కాలక్షేపం కోసం ఉద్యోగాలు కోరే వారి కన్నా ప్రతి కుటుంబంలోనూ అవసరానికే ఉద్యోగం చెయ్యాలనుకునే వారికివ్వాలి! అదే ఆయన ఆలోచన!

"ఎవరు మాస్టారూ మీ కొడుకులాంటి వారు?" ఆయోమయంగా అన్నాడు మురారి.

"ఇదిగో ఇతనే!" అంటూ రిక్షా అతని చేతిలోని పుస్తకం అందుకుని మురారి చేతిలో పెట్టారు పరంధామయ్యగారు.

రిక్షా అతను తెల్లబోయాడు!

సర్టిఫికెట్లన్నీ చూసిన మురారి ముఖం వికసించింది — "ఓ! వెరీగుడ్! .... వెరీ ఇంటెలిజెంట్ హి యీజ్!"

"అవును మురారీ!.... ఇతనే ఆ ఉద్యోగానికి అర్హుడు!.... అతనికిస్తే నా కొడుక్కిచ్చిన దానికన్నా సంతోషిస్తాను!" మనస్ఫూర్తిగా అన్నారు పరంధామయ్యగారు.

"తప్పకుండా మాస్టారూ! మీరు చెప్పారంటే దానికేదో పెద్ద కారణమే వుండి వుంటుంది! రండి!" అంటూ వాళ్ళని తన ఆఫీసు రూమ్‌లో కూర్చోపెట్టి—

"మిస్టర్ విజయ్! మా మాస్టారు మిమ్మల్ని తన కొడుకుగా భావించారంటే.. నిజంగా మీరు చాలా అదృష్టవంతులు! ఇవాళే అఫిషియల్‌గా ఆర్డర్స్ పంపుతాను!.. వెంటనే వచ్చి జాయినవండి!" అనేసి పది నిమిషాలు కూర్చోమనిచెప్పి మరోగదిలోకి వెళ్ళిపోయాడు మురారి.

"సర్!.." రిక్షా అతను... కాదు... విజయ్ పరంధామయ్యగారి కాళ్ళమీద పడిపోయాడు!


"ఛ!....విజయ్!....ఏం పని!..." అతన్ని లేవదీసి ఆప్యాయంగా హృదయానికి హత్తుకున్నారు పరంధామయ్యగారు.

"మీరు....మీరు దేవుళ్ళు సర్!....మీ స్వంత కొడుక్కి రావల్సిన ఉద్యోగం అరగంటయినా పరిచయం లేని....ఈ రిక్షావాడికిప్పిస్తున్నారా!" అతని కళ్ళు నీళ్ళతో నిండాయి.

"ఇంక మాట్లాడకు విజయ్!.... ఈ బేగ్‌లో వున్న నాలుగు అప్లికేషన్స్‌కన్నా నీ డిగ్రీ బలమే ఎక్కువ! నీలాంటివారే నయ్యా దేశానికి వెన్నెముకలు!....ఎంత పెద్ద చదువులు చదివినా వారికి తగ్గ ఉద్యోగంకోసం ఆరాటపడే వారేగానీ నీలా శ్రమకి, శరీర కష్టానికి విలువ ఇచ్చేవారెంత మంది వున్నారు? వీటి అన్నింటితో బాటు మంచి తెలివితేటలున్నాయని నీ డిగ్రీయే చెప్తోంది! అందుకే ఈ ఉద్యోగానికి నువ్వే అర్హుడివి! విష్‌యు బెస్టాఫ్ లక్!" కళ్ళు నీటితో నిండగా మనస్ఫూర్తిగా అన్నారు పరంధామయ్యగారు!

ఆయన కిప్పుడు ఎంతో శాంతిగా వుంది; జీవితంలో ఎన్నడూ పొందనంత హాయిని అనుభవించారాయన!

✻

భారత దేశంలో ప్రఖ్యాతి గాంచిన
డయొనారా టివిలు
మేము అధీకృత డీలర్లము
మెస్సర్స్ మట్టుపల్లి లక్ష్మయ్య సన్స్,
క్లాత్ బజార్, గుంటూరు-3. ఫోన్: 20371.
అమ్మిన తర్వాత కంపెనీ ఇంజనీర్లచే సర్వీసు మా ప్రత్యేకత!
TARA-2/122

అన్నివయసుల వారిని అలరిస్తున్న ఏకైక పత్రిక
చదవండి బాలజ్యోతి చదివించండి